# India-USA Consultations on UN Security Council Issues

August 03, 2022

# యూఎన్ భద్రతా మండలి అంశాలపై భారత్-అమెరికా సంప్రదింపులు

ఆగస్ట్ 03, 2022

1. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ) అలాగే ఇతరత్రా బహుళపక్ష అంశాలపై 2022 ఆగస్ట్ 3న న్యూఢిల్లీలో భారత్ మరియు అమెరికా మధ్య సంప్రదింపులు జరిగాయి.

2. భారత బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ)లోని సంయుక్త కార్యదర్శి (యూఎన్-రాజకీయ విభాగం) శ్రీ ప్రకాశ్ గుప్తా సారథ్యం వహించగా, ఎంఈఏలో భాగమైన అమెరికాస్ & యూఎన్ఈఎస్ విభాగాల అధికారులు పాలుపంచుకున్నారు. అమెరికా బృందానికి విదేశాంగ శాఖలోని ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ అఫైర్స్ అసిస్టెంట్ సెక్రటరీ అంబాసిడర్ మిషెలి జె. సిసన్ సారథ్యం వహించగా, న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయానికి చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

3. భారత్-అమెరికా సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అజెండాలోని వివిధ అంశాలు అలాగే దేశాలకు సంబంధించిన నిర్దిష్ట సవాళ్ల గురించి ఇరు పక్షాలు లోతుగా చర్చించాయి. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళాలు అలాగే ఉగ్రవాద వ్యతిరేక కార్యక్రమాలతో సహా ఉమ్మడి ప్రయోజనాలున్న అంశాలపై పరస్పరం సహకరించుకోవడాన్ని కొనసాగించాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. రాబోయే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 77వ సెషన్లో ఇరు పక్షాల ప్రాధాన్యతల గురించి కూడా చర్చించాయి. 2022 డిసెంబర్లో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ)కి రాబోయే అధ్యక్ష బాధ్యతలకు సంబంధించి తమ ప్రాధాన్యతలను కూడా అమెరికా బృందానికి భారత బృందం వివరించింది.

4. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళాల కోసం సెంటర్ ఫర్ యూఎన్ పీస్కీపింగ్ (CUNPK) ప్రస్తుతం కొనసాగిస్తున్నశిక్షణ కార్యక్రమాలతో పాటు భారత్ అలాగే అమెరికా సంయుక్తంగా మద్దతునిస్తున్న కార్యక్రమాల గురించి CUNPK సీనియర్ అధికారులు అమెరికా బృందానికి వివరించారు.

**న్యూఢిల్లీ**
**ఆగస్ట్ 03, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.